# కుక్కతోక

సరిగ్గా భోజనాలవేళ. వీధి తలుపుమీద దబ్బు దబ్బున చరుపులు వినబడుతూంటే శ్రీమతి ప్రశ్నార్థకంగా నాకేసీ, విసుగ్గా వీధికేసీ చూస్తోంది. హూ! ఎవరో ఆపద్బాంధవుడు - సరాసరి భోజనాలవేళ - సిరికిం జెప్పడు - అన్నట్లు వచ్చాడు. కుర్రాడు కుడిచేతిలో మెతుకులు కంచంలో దులుపుతూ ఎడంచేత్తో జారిపోతున్న లాగూని మొలత్రాటిలో దూరుస్తూ వెళ్లాడు తలుపు తీయటానిక్కి.

"పోస్టుమాన్ కామోసు" అన్నాను.

"మా అన్నయ్యేమో! జనతా వెళ్ళి అరగంటయిందిగా!" అంది శ్రీమతి.

"అన్నయ్య అయితే తలుపు బాదే ఖర్మేం? పిలవనే పిలుచునే."

"మరి పోస్టుమాన్ అయితే మాత్రం పిలవాలా ఏం! తలుపుసందులోంచి ఉత్తరాలు గిరాటెయ్యొచ్చుగా!

"మనియార్డరుగానీ ఉందేమో!" అన్నా ఆశగా!

"ఆ! మనియార్డరూ! మట్టిగడ్డలూనూ! ఏదో పుస్తకమే వస్తుంది."

"లేదు వస్తుందిలే ఒకబాపతు"

ఈసారి ఆశగా తనే చేయికడుక్కొని ఎదురుసన్నాహానికి వెళ్ళింది. అతుకుల బొంతలాంటపంచ; కట్టులో దూర్చినలాల్చీ; ఆపైన లెదర్ బెల్టు; ఆ ముందు ఎండలో ఓమూల చర్మం నలిచేసి ఉక్కకు దుక్క బొంతకోటు; చేతిసంచీతో సహా పెద్దమనుష్యుల్లోని వెంకటేశ్వ్రరావ్‌లా అబ్బులు బాబాయ్ ఉరఫ్ లక్ష్మీనృసింహారావ్ దిగబడ్డాడు.

"ఆ! నేను అనుకుంటూనే ఉన్నా అబ్బులుమావగారి ఆ వచ్చింది" అంది మా ఆవిడ. చిన్నప్పుడు చదివిన మాయా జ్యోతిష్కుడికథ జ్ఞాపకమొచ్చింది- నాలో నేనే నవ్వుకొన్నా. ముందుగా వూహిస్తే మరో అర్ధశేరు జోడించదూ ఆ అన్నపుగిన్నెకు? తెలియకే ఇప్పుడు తన వాటా అవచ్చిన అగంతుకుడికి నైవేద్యం పెట్టి, తను వంటింట్లో రిహార్సల్సు చేయాల్సినఖర్మం పట్టింది. మర్యాదకోసం పలకరింపులయ్యాయి. కానీ నేనుమాత్రం నూరు రూపాయలనోటు పారేసినముఖంతో దిగాలున కూలబడ్డాను. ఆ పెద్దమనిషి సహపంక్తికి వస్తే కాని నేను నా కార్యక్రమాని కుపక్రమించటం జరగదు. ఇల్లాంటి పట్టింపులు గ్రహించలేని కుర్రాళ్లుమాత్రం ఆ వేయించిన వంకాయముక్కల్ని వాళ్లమ్మ ఎంత జాగ్రత్తగా విదుపుతున్నా వస్సుమార్ కొట్టేస్తున్నారు. శ్రీమతికి వళ్లు మండిపోతోంది. వంటింటి తలుపు ప్రక్కనుండి కుర్రాళ్ళకేసి గుడ్లురిమి చూస్తోంది. నాకేసి చూస్తూ నేత్రావధానం చేస్తోంది.

"త్వరగా లెండ్రా అబ్బులు తాతయ్య జీడిపప్పు తెచ్చాడు" అన్నా. నోరుజారి అన్నానో లేదో అపశంగా కుర్ర వెధవలిద్దరూ కంచాల్లో ఏముందో చూడకుండానే చేతులు కడిగేసి, జిడ్డుచేతులు పాత్తిలాగులికి తుడిచేసుకుంటూ అబ్బులు తాతయ్య దగ్గరకు ఒక్క ఉదుటున ప్రాలారు. వాళ్ళమ్మకి మాత్రం డిసిప్లిన్

## దేశరాజు శేషగిరిరావ్

కావాలి. "ఆ జిడ్డుచేతులు చింకితుండుగుడ్డకే తుడవాలి" అని ఆమె ఆజ్ఞ. ఆత్రుతతో అదికాస్తా ఉల్లంఘించేశారు. "వెధవల్లారా! ఇల్లారండి" అంది; పళ్ళు కొరుకుతూ.

"ఉండవే తాతయ్యగారు జీడిపప్పు ఇస్తారు" అంటూ వాళ్ళస్సలు కదలలేదు - అదీ నా అదృష్టమే అనాలి - పిలిచి అవిడిచ్చే చెవినులుపుటు - వాళ్లగోల తప్ప మాత్రంలో తప్పి మర్యాద నిలబడ్డందుకు. చివరికి బాబాయ్ పర్మిషన్‌మీద నా భోజనం పూర్తయింది.

"బాబాయ్! భోజనానికిలే" అన్నాను.

"భోజనానికా నే వస్త!" అంటూ చలికిలపడి చంటివాడిలా ఏడుస్తూంటే, కుర్రాళ్లు కూడా భా! మన్నారు. ఆ ఏడుపులో కుర్రకుంకలికి జీడిపప్పు గుర్రాలు అంగుటి కడ్డంగా పడవుకదా అన్న ఆవేదన, అస్సలు అబ్బులు బాబాయ్ ఏడుపుకి కారణం అంతుచిక్కక ఆందోళన మితిమీరింది. చివరికి నలుగురూ చేరారు. ఈఫార్సుఅంతా వింటూ తనకేమీ సంబంధం లేనట్టు పట్టించుకోకుండా చలించనిశిలలా చుట్ట కాల్చుకుంటూ వీధిలో కూర్చున్న ఆసామీ - బాబాయ్‌కి సహాయకారిగా వాళ్ల వూరునుండి వచ్చిన స్నేహితుడు చెప్పాడు ఇట్లా—"నేను బాబుగారింటికి నిన్న ఉదయం వెళ్లాను. వెళ్ళేసరికిఒంటిమీద స్పృహలేకుండా జ్వరంతో పడి మూలుగుతున్నారు. మధ్యమధ్య ఏదో వరాల మాటలు దొర్లిస్తున్నారు - తలదగ్గిర చిందర వందరగా ఈ స్టాంపులన్నీ చెదిరిఉన్నయ్. అవన్నీ కట్టకట్టి ఈ సంచీలో వేసి పట్టుకున్నా. తలుపులు బార్లా తెరచిఉన్నయ్. గొంతుక ఎండినా గ్లాసెడు మంచినీళ్లుపోసే దిక్కు లేదు. అసలు అక్కడింకా ఈయన వుంటే హఠాత్తుగా పోతే ఆస్తి అన్యాక్రాంతం అవుతుందని ఆలోచించి ఈరోజు ఇట్లా తీసుకొచ్చేశాను. నిన్న డాక్టరు గారిని తీసుకొచ్చి చూపిస్తే ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పి ఇంజక్షను ఇచ్చారు. ఉష్ణతాపంవల్ల వచ్చిన శోష అన్నారు. సరియైన విశ్రాంతి ఇస్తే చాలని చెప్పారు. ఈ ఉదయానికి కాస్త నెమ్మదిగా ఉంటే ఇక్కడకు తీసుకొచ్చేశాను" అన్నాడు.

"దిక్కులేనివాణ్ణి - వంకాని కొక్కడవ్ - నీ చేతిమీదుగా ఈ ప్రాణంపోతేనే మనశ్శాంతి" అంటూ భవిష్యత్తును తలచుకొని బాబాయ్ ఏడుస్తూంటే నాకు చాలా జాలి వేసింది.

"తనకు దిక్కులేక కాదు - ఉన్నారు. తన ఆస్తిని ప్రేమించి తనకు ఆశలు కల్పించి గాలిమేడలు కట్టేవారు పుట్టెడు బలగం ఉంది. ఎవర్నీ నమ్మలేకపోతున్నాడు. వయస్సా అరవై దాటింది. దినదినానికీ శక్తి అడుగంటిపోతోంది. చచ్చేవరకూ చాకిరీ చేస్తేకాని జరగని పరిస్థితిలో తనున్నాడు— ఆస్తికి వారసులున్నారు. నిజంగా అభిమానించేవారసలేలేరు. శక్తి లేదుకదా నౌకరీ మానేసి మూలధనం మూడు వేల రూపాయల్ని ఖర్చుపెట్టుకొని బతకూడదూ అన్నారు కొంతమంది. అలా చేస్తే మూడు సంవత్సరాలకి చెల్లు. తనదగ్గర డబ్బున్నా తన్ని హీనంగాచూసే బంధువర్గం, ఆకాస్తా చెల్లగొట్టేస్తే తరువాత క్రిమికీటకాదులకు మల్లేనో చూడరన్న నిశ్చయమేదీ? మా బాబాయ్‌గారు వస్తూవస్తూ దార్లో తహసీల్దార్ గార్ని కలుసుకొని ఈరోజే తన యావదాస్తీ, అనగా మూలధనం మూడు వేల రూపాయలను, తన తదనంతరం తమకే

# కుక్క తోక

ఉండేటట్లు ఏర్పాటుచేశారు. మీరైనా ఇచ్చట ఊరికే కూర్చోలేదు - ఈమాత్రం అక్కడ కష్టపడితే వంశ పారంపర్యా వచ్చే వృత్తి పరహస్తం గాకుండా, మీరు నిర్వహించినట్టూ ఉంటుంది; ఆయన్ని అవసాన కాలంలో మీవద్దనే ఉంచి పోషించినట్లూ ఉంటుంది. కాబట్టి యోచించండి. ఉద్యోగానికి రాజీనామా ఇవ్వాల్సొస్తుంది. మా కందులో దొరికే పైసా దీనికి చేర్చితే నెలకు ఓ నూరురూపాయలకు లోటుండదు. ఎక్కడైనా నౌఖరీయేగానీ, తలవంచి బుర్రముక్కొన్న చేసే నౌఖరీ అది - ఇది స్వంతవృత్తి - బాగా ఆలోచించండి బాబుగారు" అన్నాడు ఆ పెద్దమనిషి.

"సరే ఎలా అయితేనేం ఆయన కావిధమైన మమకారం ఉన్నప్పుడు నువ్వు నౌఖరీ మానేయక్కరలేదు. ఆ మూడు వేల రూపాయలు పట్టుకొని నీవద్దకు వచ్చేస్తే వారి బాధ్యతంతా నీవే చూసుకుంటావుగా! దానికంత బాధ ఎందుకూ" అన్నారు నా మిత్రులు.

"అయ్యో! అందరికీ ఎలా యిష్టమైతే అలానే చేయొచ్చు - నా ఆశయం ఏమిటంటే కష్టపడి కట్టిన కొంపా; జాగా వదులుకొని ఈ అద్దె ఇళ్ళల్లో, ఈ ఇరుకు సందుల్లో ఈ పట్టణాల్లో కాపురం నాకిష్టంలేదు. ఏదో నాఅండని వాడుంటే డబ్బుపట్టుకొని ఒకరిదగ్గర కెళ్ళే ఉద్దేశ్యం నాకు లేదు" అన్నాడు బాబాయ్—

చివరికి బాబాయ్ తన ఉద్యోగమిప్పించి అజమాయిషీ చేయాలన్న ఉబలాటం వ్యక్తీకరించాడు. తనూ తన డబ్బుతో ఒకరి ఆశ్రయంలో ఉండటానికి ఆయన మనస్సు నిరాకరించింది—

బాబాయ్ మాత్రం కాస్త జావత్రాగి శరీరాన్ని కుర్చీలో చేరవేసి నేను కాస్త ఆలోచించుకోటానిక్కి అవకాశం యిచ్చాడు. చాలాకాలంనుంచి అన్నలు రాకపోకలు లేవు. స్వయంగా వచ్చి ఆస్తి చూపించి ఇస్తానంటుంటే అనుమానించటం సూనవలక్షణం కాదని నాకు తోచింది. బాబాయ్‌కన్నా నా శ్రేయస్సు పట్టించుకొనేవా రెవరుంటారు - ఆయనకు మాత్రం నన్ను ద్రోహంచేస్తే కలిసివచ్చే దేముంది? వివిధమైన యోచనలతో బుర్ర వేడెక్కిపోయింది. ఠంగ్ ఠంగ్‌న గడియారం రెండు కొట్టింది. ఉద్యోగపు వేషంవేసి ఆఫీస్‌కు బయలుదేరాను.

* * *

ఇంటి కొచ్చేసరికి రాత్రి ఏడు గంటలైంది. బాబాయ్, ఆయన స్నేహితుడూ రాయ్‌పూర్ ట్రయిన్‌కు వెళిపోయారు— తిరిగీ ఎల్లుండి వస్తామన్నారన్న వార్త మా శ్రీమతి చెప్పింది.

"అయ్యో అట్లాగా! అంత తొందపడ్డాడేం? జ్వరం కదా అని బత్తాయ్ పళ్ళు తెచ్చానే" అన్నా.

నాకు ఆఫీసులో పని చేతబట్టలేదు — ఎంతచేసినా సంతృప్తిలేని ఈ చాకిరీకి అంతు కనిపించినందుకు చాలా సంతోషించాను. నాపై సూది మొన పాటి అభిమానం కల ప్రతివారూ బాబాయ్‌కి ఎదురు తిరగొద్దు అని సలహా ఇచ్చారు. ఈ ఉద్యోగానికి మహా ఇస్తే నూరు రూపాయలిస్తారు. రోజుకి ఎనిమిదిగంటలు చాకిరీ. దానికైతే ఈజీచైర్‌లో కూర్చుని స్టాంప్‌లమీద సంతకాలెడితేచాలు—మహా అయితే రెండు రోజుల కొకమారు పట్నం వెళ్ళాలి. స్టాంప్‌లు కొనటానిక్కి—ఏదో సినిమాలకు అలవాటుపడ్డ జీవితాలు కనుక ఆపనీ ఈపనీ ఒక్కసారే చేయొచ్చు—ఇట్లా గాలి మేడలు కడుతున్నా!

రెండు రోజులైంది. అనుకున్న ప్రకారం అబ్బులు బాబాయ్ వచ్చాడు. ఈసారి మాయింటల్లి పాడికీ బట్టలు మోసుకొచ్చాడు. సుమారు రెండు వందల రూపాయలుంటయ్ వెర్రి ఆపేక్ష అనుకున్నాం — ఈసారి పీఠాధిపతియైన స్వాముల వారికి చేసినట్లు సేవ చేసింది మా శ్రీమతి.

బాబాయ్ వీలుచూచి నత ఉద్యోగపు కిటుకులన్నీ ఇంజకు చేస్తున్నాడు. తన మూడు వేలకీ నా ప్రావిడెంటు ఫండ్ బాపతు వగైరా సుమారు వెయ్యా జతచేస్తే నాలుగు వేలవుతాయనీ, కాపిటల్ ఎంత ఉంటే, కమీషనంత పెరుగుతుందనీ చెప్పాడు. లంచాలు ఎందుకివ్వాలో — ఎవరెవరికివ్వాలో అవి యివ్వకపోతే వచ్చే సాధకబాధకాలూ వివరంగా చెప్పి, ఆ పుచ్చుకునే వారిపై నాకు సానుభూతి కలిగేలా వప్పించాడు.

సాధారణ సంసారులు లేనిపోని పోకిళ్ళకు పోయి సంసారాలు లంకాదహనం చేస్తున్నందుకు కసిగా గర్హిస్తూ; నన్నుల్ని కూడా వాళ్లలో చేర్చాడు—ఖర్చు వీలయినంత మటుకు తగ్గించుకోటం నేర్చుకోవాలన్నాడు. ఇంట్లో ఆడపెత్తనంవల్ల సంసారాలు చితికి పోతున్నాయనీ; మా ఆవిడ వంట పనిచేస్తున్నా ఆ ఖరీదైన చీరలు వాడకం ఎందుకనీ; మూడు పూటలు కాఫీలు వాట్టం ఏమంత మంచిదికాదనీ, కుర్రాళ్లకి డబ్బు లివ్వటం హానికరమనీ; వచ్చిన ప్రతి ఫిల్ముకూ పిల్లలతో సహా బయలు దేరటం వాళ్ళని మొక్కప్పుడే వంచకపోవటమనీ— ఏవో ఇల్లాంటివి; సవా లక్ష చెప్పాడు. వాస్తవానికి అన్నీ మన్నించదగ్గవే గానీ ఆచరణ యోగ్యంగా మాత్రం లేవు. ధని వ్యత్తు బాగా ఆలోచించుకొన్న మీదట బాబాయ్ ప్రోద్బలంపైన రాజీనామా పత్రాన్ని వ్రాశాను. వ్రాసేటప్పుడు వేడి కన్నీటి చుక్కలు టప్‌న రాలి అక్షరాలు అలుక్కుపోయాయి. పదిహేను సంవత్సరాలయి ఈ వాతావరణాన్నంటి పెట్టుకున్న నేను నేడు అయాచితంగా వచ్చే ఆస్తి కోసం ఉన్న ఉద్యోగాన్ని కాలదన్ని.

గర్భనిరోధిని:— యిటుమీదట గర్భంరాకుండా ఆపుటకు రూ. 10/-
సిద్ధమకరధ్వజం మాత్రలు: మంచి వీర్యవృద్ధి బలంకల్గించి, శీఘ్రస్ఖలనం ఆపుటకు రూ. 10/-
నపుంసక తైలం:— అంగనర ముల బలహీనత పోవుటకు రూ. 10/- పోష్టు ఖర్చులు 1-4-0 అగును. అడ్వాన్సు పంపేది.
డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్, మలకపేటబిల్డింగ్స్, హైదరాబాదు-(దక్కను)

20 రూపాయలకే ఒక మంచి రేడియో
5 వాల్వులు! 8 బాండ్లు! ఏ. సి. కరెంటు రేడియో! లేక డ్రైబ్యాటరీ రేడియో! అన్ని ఫారెన్, ఇండియన్ స్టేషన్లు అందుకొనేది! పుడేర్ కాబి నెట్! స్పీకరు, పికప్ వాడవచ్చును. వివరములకు ఈరోజున వ్రాయండి.
ఆంధ్రదేశమునకు బుష్ అండ్ మెరిల్ రేడియోల డిస్ట్రిబ్యూటర్లు:
నారాయణ్ రేడియో స్టోర్సు
(గవర్నరుపేట కాఫీ హోటల్సు సెంటర్ మేడమీద)
గవర్నరుపేట :: బెజవాడ-2.

పరాయి ఊరు పరుగులెత్తడంలో; పప్పులో కాలేసేనేమో అనిపించడం; ప్రారంభించింది. ఎడం కన్ను కూడా అదిరింది——

"ఇంట్లో పురిటి సమయం. ఓ వంద రూపాయలుండాలి చిల్లర బాకీలు వగైరా లకూ——బాబాయ్! నువ్ బదులు ఇయ్యి. నా సొమ్ముగా నే ఇచ్చేస్తాను" అన్నాను.

బదులుమాట వినగానే బాబాయ్ ముఖం కందగడ్డ అయింది. కొద్దిసెకండ్లు తీవ్రంగా యోచించి "సరే! తప్పకుండా ఇస్తాగానీ, ఒకమాట, ఇంతవరకూ నే జెప్పిన సాధక బాధకాలు నువ్ ఏమీ పట్టించుకున్నట్లు లేదు. సొమ్ము గుబారా చేయటం నాకిష్టం లేదు - కావాలంటే వడ్డీ ఇరవైయో తీసుకో - మనలో మనకి బదుళ్లు ఏవిటి?"

"అదికాదు సంసారం ఇచ్చటనుండి కదల్చాల్సివస్తే ఒకవంద కనీసం అవసరం - అది తప్పదు. నాడబ్బు అనుకున్నా నాటికి రాదు ఏమంటావ్?" అన్నాను.

"ఊ సరే ప్రస్తుతం పైసా హాజరుగా లేదు. వీలుచూసి అక్కడకురా - పట్టుకెళ్ళు" అన్నాడు. సరే అన్నాను.

ఆరాత్రి బాబాయ్ వెళ్ళాడు.

* * *

టిక్కెట్టు తీసుకొని ప్లాట్ ఫారంమీద పచార్లు చేస్తున్నా. పొగలు గక్కుతూ రాయ్ పూర్ బండి విజయనగరంప్లాట్ ఫారం మీద ఆగిందేతడవుగా జనం ఈగల్లా మూగారు.. హడావిడి తగ్గగానే కంపార్టుమెంటులో కూర్చుని అబ్బులుబాబాయ్ నీ - నూరురూపాయల్నీ తలచుకున్నా. స్టేషను రాగానే బండి దిగి రైలుకట్ట ప్రక్కనుండి నడచి బాబాయ్ ఇంటికి చేరాను - తీరా చూస్తే కప్పతాళం వేసిఉంది. ఇరుగూ పొరుగూ ఇళ్లు ఏమీలేవు, వాకబు చేయటానికి - అతనుండే పరిసరాలు అన్నీ తిరిగి వాకబుచేశా. చివరికి మా తాతగారినుండీ మనుష్యులందరినీ ఎరిగిన ఓ పెద్దమనిషిని దర్శించా - కూర్చోమని కుశలప్రశ్నలు వేస్తోంటే నాకు చిరాకేసింది, బాబాయ్ సంగతి తేల్చరేం అని. కొంతసేపయాక హోటలునుండి క్యారేజీ తెప్పించారు. వద్దని ఎంత బలవంతంచేసినా వినలేదు. ప్రస్తుతం ఇది త్యజిస్తే రాత్రి ఏడు గంటలకే భోజనం అన్నారు - అప్పుడే నా! బాబాయ్ కలసి భోంచేస్తాంఅని తప్పుకున్నా.

ఆయన ఫెళ్ళున నవ్వి! "హా! బాబాయ్! కుక్కతోక పట్టుకొని గోదావరి

సినిమాహాలు గేటు కీపరు: మీరు చాలా ఆలస్యంగా వచ్చారు. ఆట మొదలుపెట్టి చాలా సేపయింది.

ఆలస్యంగావచ్చిన పెద్దమనిషి: ఫర్వాలేదు. నువ్వు గేటు తెరువు. నేను గోల చేయకుండా లోపలికి పోతాను.

గేటుకీపరు: ఆహా! అట్లా వీల్లేదు. నేను గేటు తెరిచానంటే వెంటనే ప్రేక్షకులంతా బయటికి పోతారు.

—పాతూరి సీతారామాంజనేయులు, మద్రాసు.


## రత్నపురుషలేహ్యం

బంగారు చేర్చబడినది. మేహము, అత్యుష్ణము, [illegible], శుక్లనష్టము. [illegible], కాళ్లతీపులు, ఇతర నరములకు సంబంధించిన వ్యాధులు, మూత్రవ్యాధులు మొదలగు వానిని హరించి బలమును, కాంతిని ఇచ్చును రెండుడబ్బాలు చాలును. 20 తు డబ్బా రు. 3-12-0 వి. పి. 1/-

ఇండియన్ మెడిసన్ హౌస్,

లక్ష్మీటాకీసు రోడ్డు-విజయవాడ-2.



**64** మందికి పోటీ నెం. 19 లో బహుమతులు యివ్వబడినవి. *I* వ బహుమతి పొందినవారు 7 మంది; *II* వ బహుమతి 8 గురు; *III* వ బహుమతి 87 మంది; మరియు *VI* వ బహుమతి 17 మంది. మిగిలిన వివరములు 1954 సం॥ జూలై నెల 25 వ తేదీ "సనీన్యూస్"లో ప్రకటింపబడినవి.

# గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 624. పోటీ నెం. 21.

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెంబర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును. ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500. మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటులైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

KEY B NO. 19 ·110 to 125·470

| | | | |
|---|---|---|---|
| 121 | 110 | 122 | 117 |
| 115 | 124 | 112 | 119 |
| 116 | 123 | 111 | 120 |
| 118 | 113 | 125 | 114 |

We hereby certify that the above is the solution as original deposited with us by Raising Competitions No 19 on 15/6/54 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd

[signature]

298


## ఆఖరు తేది 12-8-54 ఫలితములు 27-8-54

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ప్రవేశ రుసుము. ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు. 10/-.

పూర్తి చేయవలసిన విధానము:—ఈ చదరములో 67 నుండి 82 వరకు గల అంకెలు నిలువుగా అయినాగాని అడ్డముగా ఎటు కూడినా 298 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. రూల్సు:—సాదా కాగితము మీద ఎన్ని ఎంట్రీలైనా నిర్ణయించిన సొమ్ముతో పంపినచో అంగీకరింపబడును. ప్రతి ఎంట్రీక్రింద, పోటీ పంపువారు తన పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరుకైనచో మనియార్డరు రశీదు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారములోని కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీ అన్ని విషయములలో మేనేజరు తీర్మానము ఆఖరయి కట్టుబడ్డమైనది. మా సెపరేట్ రూల్సు, షరతులు క్రమముగా తెలిసికొనినవారే ఈ పోటీలో పాల్గొనవలెను. 0 4 0 స్టాంపులు పంపిన పోస్టులో ఫలితముల లిస్టు పంపవలెను.

**THE RAISING COMPETITIONS No. 21. 28 (3) Thandavaraya Gramani St. MADRAS 81**



ఊరిబైట బావి

ఫోటో: బి. రవీంద్రనాథ్; గుంటూరు.

## కుక్కతోక

"ఊడిపోతే - బాబాయికోసం కాకుంటే" అన్నారు. "థాంక్యూ నాయనా! ఏం ఫర్వాలేదు. తరువాత మాట్లాడుదాం" అన్నారు.

భోజనాలయ్యాక గదిలో కూర్చున్నాం. "కాస్త రెస్టు తీసుకోండి. మళ్ళీ వస్తా"నని ఆయన వెళ్లేరు. నాకు నిజంగా తలకాయ తిమ్మిరెక్కి తిరిగిపోయింది. అబ్బులు బాబాయిని అంతగా అనుమానించకుంటూ నాకు మర్యాదచేయటంలోగల భావం బోధపడలేదు. ఆలోచిస్తూ అలా చేరబడ్డాను.

* * *

మధ్యాహ్నం మూడుగంటలయింది. లేచి ముఖం కడుక్కొని తల దువ్వుకొని; కాఫీలయ్యాక ఆయన వచ్చి కూర్చున్నారు. "కాకాసీడి కుక, ఇది - పరిస్థితి అ

పైవారివల్ల మీరు తెలుసుకుంటారు. ఆయన ప్రస్తుతం ఊళ్ళోలేడు. నాలుగురోజు లవుతుంది వచ్చేసరికి." అన్నారు. తరవాత మళ్ళీ "మీరు నూరురూపాయ లడిగారటగా?" అన్నారు.

"అవును" అన్నాను. "మీకెట్లా తెలిసింది?"

"ప్రతివిషయం తెల్సు - మీరు రిజైన్ చేసేశారా?"

నేను ఆతృతగా ఆయనముఖంలోకి చూస్తూ "ఊఁ" అన్నా.

ఆయన "ప్చ్" అన్నారు. "ఏమైనా అవకాశముంటే అధికార్లకాళ్లు పట్టుకొనైనా ఉద్యోగం నిలబెట్టుకోండి ఇది నా సలహా" అన్నారు.

ఆయనలేచి కండువా సవరించుకొని "అలా వస్తారా! కాస్త చల్లగాలికి తిరిగొద్దాం" అన్నారు. సరేనని బయలుదేరాను.


ఆయనముందూ; నేను వెనకా నడిచాం. మౌనంగా రైలుకట్టప్రక్కనుండీ ఆయన చాలా నిదానంగా అడుగులు వేస్తున్నారు.

"చూడండీ, నాకిదంతా అగమ్యగోచరంగా ఉంది. ఎటూ నిర్ణయించుకోలేని జటిల సమస్యతో కొట్టుకుంటున్నా" అని బాబాయ్ మొదటిసారివచ్చింది లగాయతు నేటివరకూ జరిగినదంతా వివరించాను—

ఇద్దరం పొలం గట్టుమీద కూర్చున్నాం. గాలి తెరలు కండువానెగరకొడుతున్నాయ్.

ప్రశాంతమైన చూపులతో నాకేసి చూస్తూ ఇలా అన్నారు.

"నాయనా, చూడూ! ఈనాడుకాదు, మీ తండ్రితాతలనుండీ మీకుటుంబం మా కుటుంబం ఒక్కటిగా మెలిగింది. మీరు పెద్దవాళ్లయ్యాక ఈవూరు విడిచి వెళ్లారు. ఈవూరు నాటికీ నేటికీ చాలా మారిపోయింది. పార్టీలుకక్షలూ - పదవీవ్యామో



## ఇంటి ముఖం

ఫోటో. ఆర్. కృష్ణారావు; మైలవరం,

పోలు ఎక్కువయ్యాయి. నేనంతా వింటున్నాను. మా బాబాయ్ అక్కగారికి ఏదో యిస్తూ వారింట్లో నే భోంచేస్తుంటేవాడు. ఆమెకూ కాలం మళ్లింది. ఈయన అభిరుచుల్ని బట్టి ఆమె వంటలేదు. ఈయన ఆ మూరుమూల కొంపలో వంట ప్రారంభించాడు - మేనల్లుడితో కొన్ని వ్యవహారాలపట్ల వైషమ్యం పెంచుకున్నాడు. బాగా వున్నరోజుల్లో తన మేనల్లుడి కూతురికి వెయ్యిరూపాయలు కట్నం క్రింద ఇస్తానన్నాడు. మేనల్లుడు అతనిదగ్గరే చేబదులు క్రింద ఓ వెయ్యి రూపాయలు తీసుకొన్నాడు. 'మావయ్యా నువ్ ఎట్లానూ అమ్మాయికి వెయ్యిరూపాలు ఇవ్వదలచుకొన్నావ్ కాబట్టి నాబాకీ రద్దు చేసుకో' అన్నాడు. దాంతో ముసిలాడు తారాపథానికి లేచి; ఊళ్లో అందరితో చెప్పి అల్లరిచేశాడు. ఇద్దరూ కలియబడ్డారు — వారిమీద కసికొద్దీ మామ ఏదో మట్టుచెప్పి ఆశపెట్టి ఇచ్చట కాపురం పెట్టించాలన్నాడు ఈ అపరచాణుక్యుడు.

మళ్లీ నిన్న నే మేనల్లుడువచ్చి 'మావయ్యా; ఏదో బుద్ధి పొరపాటయింది — మాటలు జారాయి నువ్ పెద్దదిక్కు. నీవు స్వయంగా వచ్చి నడ్డి గట్టుకొని అమ్మాయికి మూడుముళ్లూ వేయించక తప్ప'దని చేతులు పట్టుకొంటె. రబ్బరుబంతిలా ఉబ్బిపోయి; పెళ్లి ఖర్చులకి ఒక వెయ్యి పెడుతూ ఒక వెయ్యి రూపాయలు కట్నం పెడుతూ సిద్ధమయ్యాడు. ఇంక మిగిలేది వెయ్యి. అంతా తన డబ్బు చూసి ఆశపడేవారే కాని తనపైన ప్రేమలేదనీ, అనువులో నే పిడుగనీ, మీరూ వందరూపాయలడిగారనీ, ఇంక అందరికీ బదుళ్లు ఇచ్చేస్తే తను బ్రతికేది లేదంటూ — ఆ వెయ్యిరూపాయలూ తన ఒక్క పొట్టకే చాలనీ ఇవ్వాళే పెళ్లికి వెళ్లాడు" అన్నారు.

కుక్కతోక పట్టుకుని గోదావరి యీదినట్లయింది నా పరిస్థితి. కూర్చున్న స్థలం ఆరడుగుల లోతుకు కుదించుకుపోయినట్లు అయింది. "ఇంకా దరఖాస్తు యజమానులకందజేయలేదు — సెలవులవటంవల్ల. పోను వారం ఇద్దామనుకుంటున్నా — ఇందులో ఇంత అఘాత్యముందని నాకేం తెల్సు —" అన్నా —

"మంచిపని చేశావ్ నాయనా!" అన్నారు.

స్టేషన్లో గంట గణగణమని వినిపించింది. ఎవరో నా కర్తవ్యాన్ని జ్ఞాపకం చేసినట్లయింది. "అబ్బులు బాబాయ్ వంద ఇస్తే అందులో వాడుకోవచ్చని అర్థరూపాయతో వచ్చేశా — ఒక్క అర్థరూపాయ ఇప్పించండి — సత్వరగా ఇంటికి పోవాలి" అని నానకబాధలు విశదించా — నన్నేం నిర్బంధించలేదు — "చిల్లర లేదు. ఇది ఉంచు" అంటూ పదిరూపాయలనోటు నా చేతిలో ఉంచారు.

స్టేషన్ వేపు పరిగెత్తాను — నేనెక్కేరైలు ఆయన్ని దాటుకుని పరుగెడుతూంటే కృతజ్ఞతతో "వెళ్తున్నాను" అన్నా ఆయనకేసి చూస్తూ. ★